క్లుప్తంగా

ఐటీడీపీ కార్యకర్త కిరణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

వజ్రకరూరు:ఐటీడీపీ కార్యకర్త కిరణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కాకర్ల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణిపై ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ చేసిన వ్యాఖ్యలు దారుణమన్నారు. ఐటీడీపీ సభ్యుల పోస్టింగ్‌లపై సమగ్రంగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో మహిళలపై జరుగుతున్న దారుణాలు, అన్యాయాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లుపై కన్నెర్ర


కణేకల్లులో ర్యాలీ చేస్తున్న ముస్లింలు

కణేకల్లు: కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ (సవరణ) చట్టం అమలులోకి తేవడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో ముస్లింలు శుక్రవారం భారీ ర్యాలీ చేశారు. స్థానిక దిగువవీధిలోని మదీనా మసీద్ వద్ద ప్రారంభమైన ర్యాలీ..బస్టాండ్ మీదుగా తహసీల్దార్ కార్యాలయానికి చేరింది. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద జామీయా మసీద్ ముతవల్లి ముర్షిద్‌పీర్ ఖాద్రీ, నూరానీ మస్జీద్ ముతవల్లీ ఉసేన్‌సాబ్ మాట్లాడారు. కార్యక్రమంలో అన్ని మసీద్‌ల ముతవల్లీలు, మత పెద్దలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం తహసీల్దార్ నాగరాజుకు వినతిపత్రం అందించారు.

పూలే ఆశయాలు కొనసాగిద్దాం



కళ్యాణదుర్గం: పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సమన్వయకర్త తలారి రంగయ్య, పార్టీ శ్రేణులు, రాయదుర్గంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం: మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను కొనసాగిద్దామని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య అన్నారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జ్యోతిబా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణపురం వెంకటేశులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ పార్టీ కన్వీనర్ సుధీర్, మండల కన్వీనర్లు గోళ్ల సూరి, ఎంఎస్ హనుమంతరాయుడుతో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి గోపారం శ్రీనివాసులు, ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, కౌన్సిలర్లు లక్ష్మన్న, పరమేశ్వరప్ప, కోఆప్షన్ సభ్యుడు అప్జల్, వివిధ విభాగాల అధ్యక్షులు పాతలింగ, చరణ్, బీటీ రామాంజనేయులు, షేక్షావలి, మురళి, నాయకులు హరి, లాయర్ దాదా ఖలందర్, వెంకటేశులు, బిక్కి హరి, ప్రతాప్, జాకీర్, రామిరెడ్డి, నారాయణస్వామి, పాండు, పాతన్న, జానీ పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే సేవలు మరువలేనివి

రాయదుర్గం: మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గౌని ఉపేంద్రారెడ్డి కొనియాడారు. శుక్రవారం జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజనేయులు, చేనేత, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శులు పొరాళ్ల శివా, బీటీపీ గోవిందు, నియోజకవర్గం ఐటీవింగ్ అధ్యక్షులు బోర్‌వెల్ ఆనందరెడ్డి , కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులతో కలసి మహనీయుని చిత్రపటానికి పూలమాలువేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పైతోట సంజీవ, పొరాళ్ల గోవిందరాజులు, శారద, గౌని లావన్య, కోఆప్షన్ సభ్యులు శ్రీనివాసులు, నజీర్, వార్డు ఇన్‌చార్జులు రామాంజినేయులు, గోల్డ్ ఇస్మాయీల్, నిజామ్, రాము పాల్గొన్నారు.

ఉరవకొండ: పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు ముండాస్ ఓబులేసు మాట్లాడారు. వార్డు సభ్యుడు నిరంజన్ గౌడ్, అమర్నాథ్, బీసీ నాయకులు లెనిన్, బాబు, కార్యాలయ సిబ్బంది సాయి ప్రసాద్, నాగరాజు, రాజయ్య, అబూబకర్ , ప్రతాప్, అబ్దుల్, వన్నూరు సాబ్, శర్మాస్ వలి, గోపాల్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: భావి తరాలకు స్ఫూర్తిప్రదాత పూలే అని తహసీల్దార్ నయాజ్ అహమ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్లు నరేష్‌కుమార్, కేశవరెడ్డి, హాస్టల్ వార్డెన్ శ్రీనివాసులు, ఎంఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బెంజిమెన్, జేవీవీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, సర్వేయర్ మంజుల, వీఆర్ఓ భరత్ తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గంటౌన్: అంబేడ్కర్ జీవితం ఎందరికో అనుసరణీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలిపారు. ఈనెల 14న బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ చేశా రు. ఎన్ఎస్ఎస్ పీఓ యర్రన్న, అక్కులరెడ్డి, అధ్యాపకులు వీరేష్, ఆదిల్‌బాషా, నరసింహులు, రాజు, గంగాధర్, రూపవతి పాల్గొన్నారు.

జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం

కణేకల్లు: సంఘ సంస్కర్త, సామాజిక తత్వవేత్త, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి అయిన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం కణేకల్లుక్రాస్‌లో విద్యానికేతన్ స్కూల్‌లో నిర్వహించిన జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే కాలవ పాల్గొన్నారు. విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ రవికుమార్, కణేకల్లు మాజీ సర్పంచు యు.కౌసల్య, మాజీ వైస్ సర్పంచు యు.ఆనంద్‌రాజ్, డీసీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ బీటీ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ మాబుసాబ్ పాల్గొన్నారు.


కణేకల్లులో పూలే జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం


బొమ్మనహాళ్ వద్ద దెబ్బతిన్న పంటలను రైతులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

బొమ్మనహాళ్: పంటలు నష్టపోయిన రైతులందరికీ న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పరిశీలించారు. శుక్రవారం శ్రీధరఘట్ట, గోనేహాళ్ గ్రామాల్లోని పొలాల్లో అధికారులతో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దెబ్బతిన్న పంటకు ప్రభుత్వం నుంచి పరిహారం అందేలా చూస్తానన్నారు. కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత బాబు, తహసీల్దార్ మునివేలు, ఏవో సాయికుమార్, ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ కేశవరెడ్డి, కన్వీనర్ బలరామిరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న పంటల పరిశీలన

కణేకల్లు: మండలంలోని యర్రగుంట, గెనిగెర, గోపులాపురం తదితర గ్రామాల్లో అకాల వర్షానికి దెబ్బతిన్న వరి, మొక్కజొన్న, పత్తి, అరటి పంటలను ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు శుక్రవారం పరిశీలించారు. పంట నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. కణేకల్లు ఏఓ శ్రవణ్‌కుమార్, హెచ్ఓ మౌనిక పాల్గొన్నారు.

వర్షానికి నేలకొరిగిన బొప్పాయి పంట

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బాలవెంకటాపురంలో గురువారం రాత్రి కురిసిన వర్షానికి బొప్పాయి పంట నేలకొరిగింది. శుక్రవారం ఉదయం ఆర్డీఓ వసంత్‌బాబు, తహసీల్దార్ భాస్కర్, వ్యవసాయ అధికారులు బాలవెంకటాపురం వద్ద దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. గ్రామానికి చెందిన అంతేష్ అనే రైతు నాలుగు ఎకరాల్లో 4వేల బొప్పాయి మొక్కలు నేలకొరిగాయని బాధితుడు తెలిపాడు. సుమారు రూ. 4లక్షలు నష్టపోయినట్లు బాధితుడు తెలిపారు.

గుమ్మఘట్ట: మండల వ్యాప్తంగా శుక్రవారం 28.4 మి.మీ వర్షపాతం నమోదయ్యింది. గాలీవాన బీభత్సంతో మొక్కజొన్న పంట నేలకొరిగింది. మామిడి, దానిమ్మ, అరటి , బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి.

వజ్రకరూరు: మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి మోస్తరు వర్షం కురిసింది. వర్షం కురవడంతో గ్రామంలోని వీధుల్లో వర్షపు నీటితో నిండిపోయాయి.

వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హనుమంతరెడ్డి



ఉరవకొండ: కూడేరు మండలం నారాయణపురానికి చెందిన హనుమంతరెడ్డిని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా హనుమంతరెడ్డిని నియమించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా తనను ఎంపిక చేసినందుకు పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త వై.విశ్వేశ్వరరెడ్డికి హనుమంతరెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాత్రికేయులపై అక్రమ కేసులు ఎత్తేయాలి

కళ్యాణదుర్గం: వాస్తవాలను వెలుగులోకి తెచ్చిన పాత్రికేయులపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తేయాలని కళ్యాణదుర్గం నియోజకవర్గం పాత్రికేయులు శుక్రవారం డీఎస్పీ రవిబాబును కలిసి వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి, ఆరుగురు పాత్రికేయులపై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలు, అరాచకాలను ప్రశ్నిస్తుందుకు కక్ష కట్టి అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తను హత్య ఘటనలో వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు అక్రమ కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. కార్యక్రమంలో విలేకరులు శ్రీనివాసులు, పాలయ్య, లక్ష్మన్న, శాంతకుమార్, నందీష్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

16న సాధారణ సర్వసభ్య సమావేశం

శెట్టూరు: మండలంలో ఈనెల 16న సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ జే లక్ష్మీదేవి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రఘురాంరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న ఈ సమావేశానికి మండల స్థాయిలోని 16 శాఖల అధికారులు తప్పకహాజరు కావాలన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వజ్రకరూరు: మండలంలోని అన్ని గ్రామాలకు శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు మండల ట్రాన్స్‌కో ఏఈ ఎస్.షెక్షావలి ఓ ప్రకటనలో తెలిపారు.

డ్రై డేతో దోమల వ్యాప్తి నివారణ

కణేకల్లు: వారానికోసారి డ్రై డే పాటించి దోమల వ్యాప్తి నివారించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు.శుక్రవారం మండలంలోని ఎస్.హనుమాపురం గ్రామంలో డ్రై డేపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి డ్రై డే ఆవశ్యకతపై వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మమ్మ, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు రేణుక, ఆశా వర్కర్లు శివమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాలికలను భారంగా భావించొద్దు

కూడేరు: బాలికలను తల్లిదండ్రులు భారంగా భావించొద్దని నియోజకవర్గ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండీ షఫీ సూచించారు. శుక్రవారం కూడేరు, కమ్మూరు హైస్కూల్స్‌లో బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు యశోద, రవీంద్ర, సీహెచ్ఓ జయ,ఎంఎల్‌హెచ్‌పీ కరిష్మా, ఏఎన్ఎంలు మాధవి, సుశీల ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం

వజ్రకరూరు: మండల కేంద్రంలో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) 90వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జెండా ఆవిష్కరించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు విరూపాక్షి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఓబుళపతి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

నాలుగు గంటలపాటు అంధకారం

రాయదుర్గంటౌన్: పట్టణంలో శుక్రవారం సాయంత్రం గాలీలీవానతో కరెంటు సరఫరా నిలిచిపోయింది. రాత్రి 8 గంటల ప్రాంతంలో మోస్తరు వర్షం పడింది. గాలి ప్రభావంతో భంభస్వామి ఆశ్రమానికి వెళ్లే దారిలోని విద్యుత్ తీగలపై చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. కళాశాల వద్ద, ఆస్పత్రి వద్ద తీగలపై చెట్టు కొమ్ములు విరిగిపడ్డాయి. రెండు సార్లు విద్యుత్ మెయిన్ సప్లయ్ నిలిచిపోయింది. వర్షం ఆగిపోయిన తర్వాత విద్యుత్‌శాఖ ఏఈ బాలు ఆధ్వర్యంలో సిబ్బంది విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

తెగిపడిన వాటర్ స్కీమ్ విద్యుత్ తీగలు

పట్టణానికి తాగునీరు సరఫరా చేసే హెచ్చెల్సీ నీటి పథకం విద్యుత్ లైన్ ఈదురు గాలులతో గురువారం రాత్రి పలుచోట్ల తెగి పడింది. దీంతో నీటి సరఫరాలో జాప్యం నెలకొంది. శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, మున్సిపల్ ఏఈ నరసింహులు, వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళ్ల శివ పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన లైన్ల మరమ్మతు చేపట్టాలని చైర్‌పర్సన్ అధికారులకు సూచించారు.

ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలి

రాయదుర్గంటౌన్: ఎన్ఎంయూఏ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఉద్యోగులు చేపట్టిన ధర్నా రెండో రోజూ శుక్రవారం కొనసాగింది. డిపో గేటు ముందు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై నిరసన తెలియజేశారు. ఎన్ఎంయూఏ నాయకులు తిప్పేస్వామి, నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దామోదర్, రవినాయక్, జిలాన్, దూద్‌పీరా, సతీష్‌కుమార్, యోగేంద్ర, నఫీస్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ పక్కాగా అమలు చేయాలి

వజ్రకరూరు: మధ్యాహ్న భోజన పథకం అమలులో మెనూ పక్కాగా అమలు చేయాలని ఎంఈఓ తిమ్మప్ప సూచించారు. శుక్రవారం మండలంలోని గడేహోతూరు ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ తిమ్మప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో జరుగుతున్న రెండో సంగ్రహణాత్మక మదింపు పరీక్షలు పరిశీలించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు తగ్గించాలని ధర్నా

రాయదుర్గంటౌన్: పెంచిన వంట గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన తెలియజేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగార్జున ఆధ్వర్యంలో స్థానిక వినాయక సర్కిల్‌లో ధర్నా చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు కొట్రేష్, నరసింహులు, దుర్గన్న, తిప్పేస్వామి పాల్గొన్నారు.

150 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

వజ్రకరూరు: మండలంలోని బోడిసానిపల్లి తండాలో 150 లీటర్ల బెల్లపు ఊటను గుంతకల్లు ఎక్సైజ్ పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ధ్వంసం చేశారు. దాడుల్లో గోపాల్‌నాయక్, శంకర్‌నాయక్ అనే ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శివసాగర్ తెలిపారు. ఎస్ఐలు వెంకటేశం, సుశీలమ్మ, హెడ్ కానిస్టేబుళ్లు ధనుంజయ, గోపాల్‌నాయక్, కానిస్టేబుళ్లు కేశవయ్య, నాగరాజు పాల్గొన్నారు.

రైతు సంక్షేమాన్ని పట్టించుకోని ప్రభుత్వం

కూడేరు: ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని గాలికొదిలేసిందని సీపీఎం అనుబంధ రైతు సంఘం జిల్లా నేత బీహెచ్ రాయుడు అన్నారు. శుక్రవారం కూడేరులోని రైతు సంఘం కార్యాలయం రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. బీహెచ్ రాయుడు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ రెడ్డి, వీరప్ప, వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

భక్తుల కొంగు బంగారం ..స్వయంభు జోడులింగాలు

సందర్భం:- నేడు కూడేరు సంగమేశ్వరుడి రథోత్సవం


కూడేరు: జోడు లింగాల ఆలయం


ఐరావత వాహనంపై పార్వతీ పరమేశ్వరుడు

కూడేరు: మండల కేంద్రంలోని శివపార్వతుల జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయం దక్షిణ భారత దేశంలో ప్రఖ్యాతిగాంచిన శివాలయాల్లో ఒక్కటిగా నిలిచింది. భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా కూడేరులో వెలసిన శివపార్వతుల ఆది దంపతుల జోడు లింగాలు నిలిచాయి. ఇక్కడ వెలసిన శివపార్వతుల లింగాలు పుట్ట శిలలు కావడం ప్రత్యేకతను సంతరించుకుంది. సంగమేశ్వరుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం జరగనుంది. ఉదయం 11:05 నిమిషాలకు మడుగు తేరు, సాయంత్రం 5:30 గంటలకు రథోత్సవం ఉంటుందని ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. రథోత్సవం సందర్భంగా జిల్లా నలమూల నుంచే కాకుండా కర్ణాటక రాష్ట్రం బళ్లారితో పాటు ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వచ్చే అవకాశం ఉంది. భక్తుల సౌకర్యార్థం ఆలయం చుట్టూ షామియానాలతో నీడ వసతి ఏర్పాటు చేశారు. అలాగే నీటి వసతి కల్పించారు. ఆలయం లోపల వివిధ రకాల పుష్పాలతో విశేషంగా అలంకరణ చేశారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలంతో అలంకరణ చేశారు.

జోడు లింగాల ఆలయ చరిత్ర ఇదీ :

కూడేరులోని జోడులింగాల ఆలయ చరిత్ర చాలా గొప్పది. ఈ ఆలయం 16వ శతాబ్దం నాటిదిగా ఆలయ శాసనాలు చెబుతున్నాయి. ఈ ఆలయం రెడ్డి రాజుల కాలంలో వెలసింది. శిద్దప్ప నాయక అనే ఎద్దుల వ్యాపారి తన వారితో కలసి ఎద్దుల వ్యాపారం నిమిత్తం ఈ ప్రాంతానికి వచ్చాడు. చీకటి పడతుండడంతో వంట చేసుకునేందుకు ఉపక్రమించారు. అప్పటికి పక్కన ఉన్న రెండు రాళ్లకు మరో రాయి పెట్టి పొయ్యిలా చేసుకుని వంట చేస్తుండగా, వారికి కళ్లు కనిపించకుండా పోయాయి. కొద్ది సేపటి తర్వాత ఆకాశం నుంచి బాలుడి స్వరం వినిపించింది. మీరు పొయ్యికి ఉపయోగించిన రెండు రాళ్లు శివపార్వతులని చెప్పుకొచ్చారు. మీరు శివపార్వతులకు గర్భగుడి నిర్మిస్తే కళ్లు కనిపిస్తాయనే మాటలు వినిపించాయి. అందుకు వారు అంగీకరించడంతో కళ్లు కనిపించాయి. తర్వాత వ్యాపారం లాభసాటిగా సాగడంతో శివపార్వతులకు గర్భగుడి నిర్మించారు. అప్పటి నుంచి జోడు లింగాల ఆలయంగా వెలుగులోకి వచ్చినట్లు ప్రతీతి.

రథం తయారీకి రూ.లక్ష విరాళం

సంగమేశ్వరుడి నూతన రథం తయారీకి అరవకూరు గ్రామస్తులు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందజేశారు. తర్వాత జోడు లింగాల శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేయించారు. సర్పంచ్ రామాంజనేయులు, మాజీ సర్పంచ్ ప్రసాద్, గ్రామ పెద్దలు సుబ్బారెడ్డి, శ్రీరాములు, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, శ్రీనివాసులు, సంగప్ప, నారాయణప్ప, కేశవరెడ్డి రామకృష్ణ పాల్గొన్నారు.

ఐరావత వాహనంపై పార్వతీపరమేశ్వరుడు

కూడేరు: కూడేరులో ప్రసిద్ధిగాంచిన పార్వతీ పరమేశ్వర స్వయంభు జోడు లింగా సంగమేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. శుక్రవారం రాత్రి ఐరావత వాహనంపై పార్వతీ పరమేశ్వరుడు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అర్చకులు జోడు లింగాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రికి శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను సంగమేశ్వర స్వామి ఆలయం నుంచి ఆంజనేయ స్వామి ఆలయం వరకు పల్లకీలో ఊరేగింపుగా తీసుకువచ్చారు. వాల్మీకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి వివిధ రకాల పుష్పాలను భక్తి శ్రద్ధలతో తీసుకువచ్చి స్వామికి సమర్పించారు.

ఘనంగా రథాంగ హోమం


కూడేరు: హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

కూడేరు: సంగమేశ్వర స్వామి ఆలయ రథానికి వేదపండితులు సురేష్, బాలాజీ శర్మ ఆధ్వర్యంలో శుక్రవారం రథాంగ హోమం, రథ ప్రతిష్ట నిర్వహించారు. కలశ స్థాపన, సర్వతోభద్రమండు హోమాలు నిర్వహించారు. రథానికి ఎలాంటి దోషాలు లేకుండా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ బాబు, ఆలయ నిర్వాహక కమిటీ సభ్యులు కోకా బాబు వరప్రసాద్, కుశాలు నాగరాజు, కుమ్మర ఓబులప్ప, కుమ్మర వెంకటరాముడు, ఆలయ పురోహితులు శివ శంకర్ శాస్త్రి, మహేష్, ప్రవీణ్ స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా మల్లేశ్వరస్వామి కల్యాణోత్సవం


కల్యాణోత్సవానికి ముస్తాబైన మల్లేశ్వర స్వామి


ఉరవకొండలో కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న మహిళలు

ఉరవకొండ: పట్టణంలో వెలసిన మల్లేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం భ్రమరాంభ సమేత మల్లేశ్వర స్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామికి రుద్రాభిషేకం, గంగ పూజ నిర్వహించారు. అనంతరం భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామికి అభిజిత్ లగ్నమందు కల్యాణం జరిపించారు. అనంతరం స్వామి వారు బసవేశ్వర వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు.

నేటి నుంచి చిక్కణ్ణేశ్వర ఉత్సవాలు

కణేకల్లు: కణేకల్లు ప్రాంతప్రజల ఆరాధ్యదైవం చిక్కణ్ణేశ్వరస్వామి ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఏటా ఉగాది తర్వాత 15వ రోజున ఉత్సవాలను జరపటం ఆనవాయితీ. 12న ఉత్సవం, 13న రథోత్సవం జరగనుంది. ఆలయ కమిటీ ఉత్సవ ఏర్పాట్లను పూర్తి చేసింది.

నేడు తిమ్మదాసులస్వామి ఆరాధన

బెళుగుప్ప: ఎర్రగుడి కొట్టాలలో శనివారం జరగనున్న గురుసిద్ధప్పస్వామి పీఠం తిమ్మదాసుస్వామి వార్షిక ఆరాధన ఉత్సవానికి ఏర్పాట్లు చేశారు. పీఠాధిపతి గురుమహాలింగస్వామి ఆధ్వర్యంలో మూలవిరాట్‌ను అలంకరించారు. సాయంత్రంతిమ్మదాసులు, త్యాగానందస్వామి, భగళాముఖి అమ్మవారి చిత్ర పటాలను గ్రామోత్సవం నిర్వహించనున్నారు.